కేసీఆర్ సభను అడ్డుకునేందుకు కాంగ్రెస్ సర్కార్ కుట్ర

జగిత్యాల, బతుకమ్మ:బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జగిత్యాల బహిరంగ సభను అడ్డుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే అత్యంత నీచమైన కుట్రలకు పాల్పడుతున్నారని బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్రంగా ధ్వజమెత్తారు. జగిత్యాల పట్టణ శివార్లలో నేషనల్ హైవే (నం-63) పై రోడ్డును తవ్వి పనులు చేపట్టిన ప్రాంతాన్ని పార్టీ జిల్లా పార్టీ ప్రెసిడెంట్ కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ..ఈ నెల 20న జగిత్యాలలో కేసీఆర్ భారీ బహిరంగ సభ ఉంది.ఆర్మూర్ బాల్కొండ, కోరుట్ల, మెట్పల్లి వైపు నుంచి వచ్చే ప్రజలు, పార్టీ కార్యకర్తలు సభకు రాకుండా అడ్డుకోవడానికే ఉద్దేశపూర్వకంగా ఈ ప్రధాన రహదారిని తవ్వేయడం జరిగిందని ఆరోపించారు.
పనులు ప్రారంభం కాకముందు నాలుగైదు రోజుల ముందుగానే జిల్లా పార్టీ ప్రెసిడెంట్ విద్యాసాగర్ రావు గారు డైవర్షన్ రోడ్ ఏర్పాటు చేసినంక నే రోడ్ కట్ చేయాలని కోరినా కూడా కుట్రపూరితంగా జాతీయ రహదారి రోడ్డు మొత్తం కట్ చేసారు అని అన్నారు .ఇక్కడ బ్రిడ్జి పనులు మంజూరై రెండేళ్లు కావస్తోంది. అప్పటి నుంచి పనులు చేయకుండా, సరిగ్గా కేసీఆర్ సభకు రెండు రోజుల ముందే రోడ్డు కట్ చేయడం వెనుక ఉన్న దురుద్దేశం ఏంటని ప్రశ్నించారు. ఇది జగిత్యాల ఎమ్మెల్యే సంకుచిత స్వభావానికి నిదర్శనమని మండిపడ్డారు.ఒక సివిల్ ఇంజనీర్గా, మాజీ ఆర్ అండ్ బీ మంత్రిగా చెబుతున్నాను.. నేషనల్ హైవేపై పనులు చేసేటప్పుడు ముందుగా ప్రత్యామ్నాయంగా 'బైపాస్ రోడ్డు'ఏర్పాటు చేయాలి. ఇది కనీస నిబంధన.' కానీ ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని తెలిసి కూడా కనీసం డైవర్షన్ ఇవ్వకుండా రోడ్డును పూర్తిగా

మూసివేయడం దుర్మార్గమని విమర్శించారు.ఈ వ్యవహారంపై ఆర్ అండ్ బీ ఉన్నతాధికారులు నేషనల్ హైవే ఎస్ఇ తో మాట్లాడారు , వెంటనే ఇక్కడ డైవర్షన్ రోడ్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలకు మరియు ట్రాఫిక్‌కు ఆటంకం కలిగిస్తున్నందుకు ఆర్ అండ్ బీ శాఖపై, సంబంధిత అధికారులపై న్యాయస్థానంలో కేసు వేస్తామని హెచ్చరించారు.

అన్ని వర్గాలకు అధికారం రావాలన్నదే మా ధ్యేయం

హైదరాబాద్, బతుకమ్మ :తెలంగాణలో అన్ని వర్గాలకు అధికారం దక్కాలన్నదే తన ధ్యేయమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. తెలంగాణ సాధించుకొని 12 ఏళ్లు గడిచినప్పటికీ ఇప్పటికీ కనీసం గ్రామ వార్డు పదవి కూడా పొందని కులాలు ఎన్నో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ జాగృతి ఈ నెల 25 న ఏర్పాటు చేయబోతున్న పార్టీకి మారోజు వీరన్న అనుచరులు, పీపీయూఎస్ఐ, దళిత బహుజన రాజ్యాధికార సంస్థ మద్దతు ప్రకటించింది. జాగృతి కార్యాలయంలో పీపీయూఎస్ఐ కేంద్ర కమిటీ కార్యదర్శి కోదండం, రాష్ట్ర కార్యదర్శి వెంకన్న, దళిత బహుజన రాజ్యాధికార కన్వీనర్ గుడిపల్లి రవన్న, మారోజు వీరన్న సహచరులు కిషన్ నాయక్ సహా పలువురు నాయకులు కవితను కలిసి తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడారు. భౌగోళిక తెలంగాణ సాధించుకున్నప్పటికీ సామాజిక తెలంగాణ మాత్రం తెచ్చుకోలేకపోయామన్నారు. ఉద్యమ సమయంలోనే ఈ అంశాన్ని ప్రొఫెసర్ జయశంకర్ సార్ దగ్గర ప్రస్తావించిన విషయాన్ని కవిత గుర్తు చేసుకున్నారు. భారత్ కు స్వాతంత్రం వచ్చిన సమయంలోనూ గాంధీ, అంబేద్కర్ ముందు కూడా ఇదే సమస్య వచ్చిందని...భారత కుల వ్యవస్థలో ఈ అంశం నిరంతరం మన ముందుంటుందని జయశంకర్ సార్ అన్నారని చెప్పారు. ముందు మనం భౌగోళిక తెలంగాణ సాధించుకొని ఆ తర్వాత సామాజిక తెలంగాణ కోసం పోరాటం చేయాలని సూచించారన్నారు. కానీ దురదృష్టవశాత్తు తెలంగాణ వచ్చి 12 ఏళ్లు గడుస్తున్న ఇప్పటికీ ఎన్నో కులాలు అధికారానికి దూరంగా ఉన్నాయని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని వర్గాలకు అధికారం కోసం జాగృతి నిరంతరం పోరాటం చేస్తుందని ఆమె చెప్పారు.

అందరికీ అధికారం అనగానే కష్టాలు

బీఆర్ఎస్ లో తాను ఎప్పుడైతే అన్ని వర్గాలకు అధికారం రావాలని కోరానో అప్పటి నుంచే తనకు కష్టాలు మొదలయ్యాయని కవిత చెప్పారు. కానీ ఆ కష్టాలు తన లక్ష్యం కోసం పనిచేసేందుకు తనలో కసి పెంచాయని చెప్పారు. ప్రతీ కష్టాన్ని పాఠంగా నేర్చుకుంటూ సామాజిక తెలంగాణ కోసం ముందుకు కదులుతానని అన్నారు. ఈ నెల 25 న తాము నూతన రాజకీయ శక్తిగా వస్తున్నామని చెప్పారు. తెలంగాణ తత్వం, సామాజిక కోణం రంగరించి తమ పార్టీ ముందుకు వెళ్తుందని కవిత స్పష్టం చేశారు.

కుల సంఘాల కర్త, కర్మ, క్రియ...మారోజు వీరన్న

కులాలు బలంగా ఉన్నప్పుడే వారికి రాజకీయ అధికారం దక్కుతుందని బలంగా నమ్మిన వ్యక్తి మారోజు వీరన్న అని కవిత చెప్పారు. రాష్ట్రంలో కుల సంఘాలకు కర్త, కర్మ, క్రియ ఆయనేనని గుర్తు చేశారు. కులాల అస్తిత్వాన్ని, విప్లవ ఉద్యమాలకు జత చేసి సామాజిక న్యాయం కోసం వీరన్న కృషి చేశారని కవిత చెప్పారు. ఆయన మన ముందు పెట్టిన బాధ్యతను మరింత ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరముందన్నారు. తాము పార్టీ పెట్టబోయే ముందు మీరిచ్చిన ధైర్యం మామూలుది కాదన్నారు. మారోజు వీరన్న అనుచరులంటే ఎంతో నైతికత ఉన్న వారని చెప్పారు. వీరన్న అనుచరుల మద్దతుతో రాష్ట్రంలో ఇక మనల్ని ఆపే శక్తి లేదని కవిత ధీమా వ్యక్తం చేశారు. అందరం కలిసి సమన్వయంతో పనిచేసుకుందామని పిలుపునిచ్చారు. మీరిచ్చిన ధైర్యంతో సర్వోదయ తెలంగాణ కోసం ముందుకు కదులుతానని అన్నారు.

మాజీ మావోయిస్టుల కోసం పోరాడుతాం

తెలంగాణ ఉద్యమంలో మాజీ మావోయిస్టులు లక్ష మంది వరకు పాల్గొన్నారని కవిత గుర్తు చేశారు. ఉద్యమ సమయంలో వారంతా బీఆర్ఎస్ లో చేరి ఆ పార్టీ బలంగా మారేందుకు చోదక శక్తి అయ్యారన్నారు. కానీ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వారెవరికీ కూడా మేలు జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమకారులు, తెలంగాణ అమరవీరుల కోసం ఏ విధంగా భూపోరాటం చేస్తున్నామో...మాజీ మావోయిస్టుల కోసం కూడా అదే విధంగా పోరాడుతామని కవిత హామీ ఇచ్చారు.

ప్రభుత్వ ఉద్యోగులకు ఘోర మోసం

ప్రభుత్వ ఉద్యోగులను కాంగ్రెస్ దారుణంగా వంచిస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో పీఆర్సీ అమలు చేస్తామని నమ్మబలికి...ఇప్పుడు ఆ ఊసే ఎత్తటం లేదని మండిపడ్డారు. ఎన్నికల హామీలైన సీపీఎస్ రద్దు, పాత పెన్షన్ స్కీం పునరుద్ధరణను గాలికి వదిలేసి కాంగ్రెస్ తన నైజాన్ని బయటపెట్టుకుందని విమర్శించారు. ఉద్యోగుల హెల్త్ స్కీం కేవలం కాగితాలకే పరిమితం చేశారని...రిటైర్మెంట్ బకాయిలు చెల్లించకుండా ఉద్యోగులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. ఇది ఉద్యోగ లోకాన్ని ఘోరంగా మోసం చేయటమేనని కవిత అన్నారు. కనీసం వైద్య ఖర్చుల రీయింబర్స్‌మెంట్ కూడా ఇవ్వటం లేదన్నారు. ఉద్యోగులకు రావాల్సిన ఐదు డీఏలను పెండింగ్ లో పెట్టారని గుర్తు చేశారు. ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా ఇవ్వాళ మధ్యాహ్న భోజన సమయంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు చేపట్టిన నిరసనకు జాగృతి తరఫున మద్దతు ప్రకటించారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే నేరవేర్చాలని ఆమె డిమాండ్ చేశారు.

వీగిపోయిన రాజ్యాంగ సవరణ బిల్లు

వెబ్ డెస్క్, బతుకమ్మ :మహిళా రిజర్వేషన్ ముందుగ్గా అమలు చేయడానికి రాజ్యాంగ సవరణ చేస్తూ తెచ్చిన బిల్లు లోక్ సభలో వీగిపోయింది. ఈ బిల్లుపై స్పీకర్ ఓం బిర్లా డివిజన్ ఓటింగ్ నిర్వహించగా మొత్తం 489 మంది ఎంపీలు ఓటేశారు. అందులో 278 మంది ఎంపీలు అనుకూలంగా ఓటు వేయగా, 211 మంది బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేశారు. కాబట్టి రాజ్యాంగ సవరణ ప్రయత్నం జరగదని స్పష్టం చేశారు.
మహిళా కోటా చట్టం రాజ్యాంగ సవరణకు సభలో మూడింట రెండు వంతుల ఓట్ల మద్దతు అవసరం. లోక్ సభలో మొత్తం ఎంపీల సంఖ్య 543, అందరూ హాజరైతే బిల్లు పాస్ కావడానికి 360 ఓట్లు అవసరం, కానీ ఈ రోజు సభకు 528 మంది ఎంపీలు హాజరయ్యారు. దీంతో మెజార్టీ మార్క్ 352 కు తగ్గిపోయింది. ఈ 528

మంది ఎంపీల్లో 298 మంది మద్దతు మాత్రమే రావడంతో రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయింది. 230 మంది రాజ్యాంగ సవరణను వ్యతిరేకించారు. ఓటింగ్ తర్వాత స్పీకర్ ఓం బిర్లా మ్యానువల్ ఓట్ల లెక్కింపు వివరాలను ఈ మేరకు వెల్లడించారు. ఎన్డీయే బలం 293, అంటే ఒక ఐదు ఓట్లు ప్రతి పక్షాల నుంచి మద్దతు లభించినట్లు తెలుస్తుంది. అనూహ్యంగా ప్రతి పక్షాలన్నీ ఏకపక్షంగా బిల్లు ను వ్యతిరేకించడం గమనార్హం, మొత్తంగా 54 ఓట్ల తేడాతో ఈ బిల్లు వీగిపోయింది.
మిగిలిన రెండు బిల్లులను ఓటింగ్ కు పెట్టడానికి కేంద్ర పార్లమెంటు వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు నిరాకరించారు. అదే సందర్భంలో చారిత్రక మహిళా కోటా సరణ బిల్లును వ్యతిరేకించిన ప్రతి పక్షాలను ప్రజలు గుర్తు పెట్టుకుంటారని అపోజిషన్ పై విమర్శలు గుప్పించారు. ఈ బిల్లు వీగిపోయినందున డీలిమిటేషన్ బిల్లు, యూటీల్లో మహిళా కోటా అమలుకు సంబంధించిన బిల్లును ఓటింగ్ కు పెట్టడం లేదని, వాటిని ఉపసంహరించుకుంటున్నట్లు స్పష్టం చేశారు. లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా అందుకు అంగీకరించి సభను వాయిదా వేశారు.

రెండు లక్షల లంచం తీసుకుంటూ పట్టుబడిన లక్ష సత్యానారయణ

బిచ్కుంద, బతుకమ్మ :ఎక్సైజ్ శాఖ ప్రభుత్వానికి ప్రధానంగా ఆదాయం వచ్చే నెంబర్ వన్ డిపార్ట్మెంట్. ప్రభుత్వానికి ఆదాయం తో పాటు అందులో పనిచేసే అధికారులకు నెలా మామూళ్లు లక్ష ల్లో ఉంటాయి. ఇలాంటి ఆబ్కారీ శాఖలో లక్ష సత్యనారాయణ గా పేరు గడించారు కామారెడ్డి జిల్లా బిచ్కుంద ఎక్సైజ్ సీఐ. ఆయన ప్రతి పనికి రూ. లక్ష కు తక్కువ కాకుండా మామూళ్లు (లంచం) తీసుకోకుండా ఏ పని చేయరని ప్రసిద్ధి. అందుకే ఆయన ఇంటి పేరు దీను సత్యనారాయణ అంటే ఎవరు గుర్తించరు. లక్ష సత్యనారాయణ అంటే టక్కున బిచ్కుంద ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్ పెక్టర్ (ఎస్ హెచ్ ఓ) అని చెప్పేస్తారు. దాదాపు మూడు సంవత్సరాలుగా బిచ్కుంద (జుక్కల్ నియోజకవర్గం)ను అప్రహతిహతంగా ఎలుతున్న సీఐ లక్ష సత్యనారాయణ శుక్రవారం ఉదయం తన నివాసం(అద్దె ఇంటి) లో గీత కార్మికుడి నుంచి రూ.2 లక్షల లంచం తీసుకుంటుండగా అవినీతి నిరోధక శాఖ అధికారులు రెడ్ హ్యాండేడ్ గా పట్టుబడ్డారు...
కామారెడ్డి జిల్లా, బిచ్కుంద ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ లంచం తీసుకుంటూ శుక్రవారం ఏసీబీ వలలో చిక్కుకున్నారు. నిజామాబాద్ రెంజ్ ఎసిబి డిఎస్పీ శేఖర్ తెలిపిన వివరాల

ప్రకారం.... బిచ్కుంద ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ దీను సత్యనారాయణ కల్లు దుకాణం (డిపో) నిర్వహణను వేరే గ్రామం మార్పిడి కోసం వచ్చిన ఫిర్యాదు దారుని రూ.2 లక్షలు లంచం డిమాండ్ చేశారు. ఆ నగదు లంచం ఇస్తే తన కల్లు దుకాణం జోలికి ఎవరూ రాకుండా చూసుకుంటానని, సంబంధిత కల్లు దుకాణం పై (కల్లు కల్లు విక్రయాలకు, నిషేధిత మత్తు పదార్థాలు కలిపి తయారు చేసిన) ఎటువంటి కేసులు నమోదు కాకుండా తీసుకుంటానని హామీ ఇచ్చారు. దీంతో గీత కార్మికుడు(లైసెన్స్ కలిగిన) ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశారు. శుక్రవారం ఏసీబీ అధికారులు బిచ్కుంద ఎక్సైజ్ సీఐ తన ఇంటిలో గీత కార్మికుడి నుంచి లంచం తీసుకుంటుండగా రైడ్ నిర్వహించగా రూ.2

లక్షల నగదుతో రెడ్ హ్యాండేడ్ గా పట్టుబడ్డారు. ఆకస్మాత్తుగా ఎసిబి అధికారులు రైడ్ చేయడంతో ఎక్సైజ్ సీఐ సత్యనారాయణ అస్వస్థతకు గురైనట్లు డ్రామాకు తెరలేపాడు. వెంటనే ఏసిబి అధికారులు ప్రభుత్వ వైద్యుడిని రప్పించి పరీక్షలు నిర్వహించగా అవి ఉత్తదే అని తేలింది. పోలిస్ బందోబస్తు మధ్య సిఐ నివాసంలో సోదాలు నిర్వహించగా లెక్కలు చూపని రూ.45,760 లభ్యమైనట్లు అధికారులు తెలిపారు. తన ప్రభుత్వ విధులు నిజాయితీ లేకుండా, అనుచితంగా నిర్వర్తించినందుకు ఎక్సైజ్ సీఐ దిను సత్య నారాయణ ను అరెస్ట్ చేసి హైదరాబాద్ లో నాంపల్లి కోర్టులో రెండో అదనపు ప్రత్యేక న్యాయమూర్తి ముందు హాజరుపరిచారు.

మున్సిపల్ కార్పొరేషన్ కో ఆప్షన్ సభ్యుల ఎంపికకు నోటిఫికేషన్ జారీ

నిజామాబాద్ నగర పాలక సంస్థ పరిధిలో 60 డివిజన్ లు ఉండగా పిబ్రవరిలో జరిగిన ఎన్నికలలో అధికార కాంగ్రెస్ పార్టి 17, మజ్లీస్ 14, బిజేపి 28, బిఆర్ఎస్ 1 స్థానం గెలిచిన విషయం తెలిసిందే.మజ్లీస్, కాంగ్రెస్ పార్టిల మద్య సయోధ్య ఒక బిఆర్ఎస్ అభ్యర్థి మద్దత్తుతో కాంగ్రెస్ పార్టి మేయర్ స్థానం కైవసం చేసుకుంది. బిజేపి ప్రతిపక్ష పాత్రకు పరిమితమైంది. కాంగ్రెస్ పార్టి కార్పొరేటర్ కుర్రగాయాల ఉమారాణి మేయర్ కాగా, డివ్యూటి మేయర్ స్థానం మజ్లీస్ పార్టికి కేటాయించారు. ఐదు సంవత్సరాల కాలానికి గాను పది సంవత్సరాల తరువాత కాంగ్రెస్ పార్టి మేయర్ స్థానంను కైవసం చేసుకుంది. గత మూడు నేలలుగా బల్దియా పాలన పదుతు లేస్తు సాగుతుంది. ఇటివల మార్చి చివరి అంకంలో బల్దియా బడ్జేట్ ను ఆమోదించుకున్నప్పటికి మున్సిపల్ కార్పొరేషన్ కు ప్రధాన ఆదాయం లేకపోవడంతో డేవలప్ మెంట్ మూడు అడుగులు ముందుకు, ఆరు అడుగులు వెనక్కి అన్నచందంగా మారింది..నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో ముచ్చటగా థ్రి కానున్న ముడు కో అప్షన్ పధవులను ఎవ్వరికి దక్కేనో అనే చర్చ జరగుతుంది. అధికారికంగా బల్దియా అధికారులు ఎంపిక చేయాల్సి ఉండగా అధికార పార్టి నేతల సిపారసులు పైనల్ అనేది జగ మెరిగిన సత్యం. నిజామాబాద్ బల్దియా ఎన్నికలలో కాంగ్రెస్ 60 స్థానాలలో పోటి చేస్తే గెలిచింది 17 మాత్రమే. మిత్రపక్షం పతంగి పార్టి 14 స్థానాలకు పరిమితమైంది. ఇప్పుడు ముడో కార్పొరేషన్ కో అప్షన్ పధవులలో ఎవ్వరికి నామినేట్ చేయాలన్న అధికార పార్టి నేతలకు తలనోప్పే. ఇటివల బల్దియా ఎన్నికలలో పోటి చేయకుండా త్యాగం చేసిన వారికి ఇవ్వాలా లేక పోటి చేసి ఓటమి చెందిన వారికి ఇవ్వాలా, పార్టి విదేయులకు ఇవ్వాల అనే తలనోప్పి మారింది. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో 50, రూరల్ నియోజకవర్గంలో 10 కార్పొరేటర్ స్థానాలు ఉండగా కో అప్షన్ పధవులకు ఇప్పుడు అధికార పార్టీలో పిసీసీ చీఫ్, ఎమ్మెల్సి మహేష్ కుమార్, ప్రభుత్వ ప్రధాన సలహదారు సుధర్షన్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, అర్బన్ ఇంచార్జీ ప్రభుత్వ సలహదారు షబ్బీర్ ఆలీ అశీస్సులు తప్పనిసరి. కో అప్షన్ లో ఒకటి మహిళకు, రెండు అల్ప సంఖ్యాకులు(మైనార్టీలు) ఇవ్వాల్సి రావడంతో అందులో మున్సిపల్ చట్టాల ప్రకారం అర్హులను ఎంపిక చేయడం కత్తిమీదా సాములా మారింది. ఈ నెల 21 వరకు ఎవ్వరిని అధికార పార్టి పెద్దలు దరఖాస్తులు చేసుకోవాలని కోరుతారో లేక ఎవ్వరి పేర్లు సిపారసు చేస్తారనేది ఉత్కంఠ రేపుతోంది. దశాబ్దకాలంగా పార్టికోసం పనిచేసిన వారికి ఇస్తారా లేక ఇతర పార్టి నుంచి వచ్చిన జంప్ జిలానీలకు అవకాశం ఇస్తారా అనే చర్చ జరగుతుంది.

తెయూ వీసీ రిజిస్ట్రార్‌లకు

కృతజ్ఞతలు తెలిపిన దండు స్వామీ

నిజామాబాద్ సిటి, బతుకమ్మ:తెలంగాణ యూనివర్సిటీ పాలక మండలి సభ్యునిగా జీజీ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ దండుస్వామి ఎంపిక అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి డా. యోగితా రాణా తెయూ పాలకమండలి సభ్యుల నియామక ఉత్తర్వులను గురువారం విడుదల చేశారు. తెయూ ఎగ్జిక్యూటివ్ మెంబర్ (ఈసీ)గా ఎంపికైన డా.దండు స్వామి తెలంగాణ యూనివర్సిటీ ఉపకులపతి యాదగిరిరావు,రిజిస్ట్రర్ యాదగిరిలను శుక్రవారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. నిజామాబాద్ జిజి కాలేజీలో జి.సి. టి.ఏ. సంఘం నిజామాబాద్ జిల్లా అధ్యాపకులు దండు స్వామిని ఘనంగా సన్మానించారు. గిరిరాజ్ ప్రిన్సిపాల్ ఆచార్య పి.రామ్ మోహన్ రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ ఎస్. రంగరత్నం,,సంఘం అధ్యక్షులు లింగన్న,అధ్యాపకులు రామ స్వామి, పెద్దన్న,అంబర్ సింగ్,ము త్తెన్న,నీతీష్,బాబురా వు,జయప్ర సాద్,భరత్ రాజ్ లు దండు స్వామికి శుభాకాంక్షలు తెలిపారు.